RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 23 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 378 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి



- దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని
- ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు
- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్

దళితులు, ఆదివాసీ, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్ రెడ్డి దళితులు, ఆదివాసీ, గిరిజనుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం లబ్ధిదారులు దళితులేనని అన్నారు. ఎస్టీలకు 17 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని గుర్తు చేశారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సన్నబియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు - మిగతా3లో

## పార్లమెంట్‌లో కొత్త రికార్డు

- 40 రోజులైనా ముగియని సెషన్
- కేంద్రం ప్లాన్ ఏంటి?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడ్డ లోక్‌సభ, రాజ్యసభ
- సాధారణంగా మూడు, నాలుగు రోజుల్లోనే ప్రొరోగ్ అయ్యే సమావేశం
- 40 రోజులుగా అధికారికంగా ముగింపు ప్రకటన లేకపోవడం ఇదే తొలిసారి





## ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం

- పాకిస్థాన్‌పై భారత్ కీలక వ్యాఖ్యలు
- బంగ్లాదేశ్‌తో సంబంధాలపైనా ప్రకటన
- సరిహద్దు ఉగ్రవాదానికి సంబంధించి భారత విదేశాంగ శాఖ కీలక వ్యాఖ్యలు

## ప్రజలకు దసరా గిఫ్ట్



- వచ్చే నెలలోనే వారికి చేతికి డబ్బులు..
- నిరుపేదలకు, ఆసరా కోరుకునే కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం దసరా పండుగ కానుక ప్రకటించింది.
- ఏళ్ల తరబడి కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరీక్షణకు తెరదించుతూ.. అక్టోబర్ నుంచే కొత్త పింఛన్ల పంపిణీకి పచ్చజెండా
- పండుగకు ముందే అర్హుల చేతికి సొమ్ము అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి

## రాజకీయ పోరుకు రణభేరి




- గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కసరత్తు షురూ
- పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను విడుదల
- ప్రస్తుత సభ్యులైన సురభి వాణిదేవి , తీన్మార్ మల్లన్న ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రెండు స్థానాల్లో ఎన్నికల కసరత్తు షురూ
- అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సీనియర్ పట్టభద్రుల పట్టున్న బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా వ్యూహాలకు పదును పెడుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మరో ఆసక్తికరమైన రాజకీయ పోరుకు రణభేరి మోగింది. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ మరియు వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల పదవీకాలం మార్చి 2027తో ముగియనుండటంతో, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారికంగా కొత్త ఓటర్ల జాబితా - మిగతా3లో




## భారత్- ఒపెక్ చమురు బంధం మరింత బలోపేతం

- ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు విజయవంతం!
- ఢిల్లీలో విజయవంతంగా ముగిసిన భారత్
- ఒపెక్ 7వ ఉన్నత స్థాయి ఇంధన చర్చలు
- చమురు మార్కెట్లో స్థిరత్వం, ఇంధన భద్రతపై సమావేశం
- పరస్పర సహకారానికి అంగీకారం!



## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ



## అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

- హైదరాబాద్‌లో భారీ వర్షం
- అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది
- కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్, జగద్గిరిగుట్ట, సూరారం, బహదూర్‌పల్లి, దుండిగల్‌లో వర్షం కురుస్తోంది
- హైదరాబాద్‌లో వర్షాల దృష్ట్యా అధికారులను సీఎం రేవంత్

హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, గాంధీనగర్, దుండిగల్, రామనగర్, అంబర్?పేట, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ఎస్ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకపూల్, సైదాబాద్, ఐఎస్‌సదన్, మదనపేట్, మలక్‌పేట్, చాదర్‌ఘాట్, చంపాపేట్, సంతోష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై నీరు చేరింది. రహదారులపైకి నీరు చేరడంతో మాదాపూర్, టోలీచౌక్ - మిగతా3లో

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు



- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు!
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో రాష్ట్ర చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించాలి
- కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయ శిల్పకళను స్ఫూర్తిగా తీసుకొని నిర్మాణాలు చేపట్టాలి
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని శాఖల సమన్వయంతో విమానాశ్రయాల మౌలిక సదుపాయాల

హైదరాబాద్

ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాల్లో తెలంగాణ సంస్కృతి, చరిత్ర, శిల్పకళ ప్రతిబింబించేలా డిజైన్లు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. కాకతీయ కళాతోరణం, రామప్ప ఆలయం, పిల్లలమర్రి వంటి చారిత్రక కట్టడాల శిల్ప, వాస్తు కళను పరిశీలించి, వాటి స్ఫూర్తితో నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వరంగల్ విమానాశ్రయం డిజైన్ కాకతీయ చరిత్ర, సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్న అభిప్రాయాన్ని సీఎం గతంలోనూ వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మార్పు, వాగుల ప్రవాహాల మళ్లింపు, రహదారుల మార్పు, బీఎస్ఎన్ఎల్ లైన్లు, తాగునీటి సరఫరా పైప్‌లైన్ల మార్పు తదితర

మహాన్ న్యూస్

# . గన్నోరాలో అంగరంగ వైభవంగా ఏక గణపతి నిమజ్జనం, లడ్డు వేలం పాట

ఐక్యత చాటిన గ్రామస్తులులి

లడ్డు వేలంలో నూతన రికార్డు - ముధోల్

బిట్ల పెర్సిస్ గారికి ఘన సన్మానంలి



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక - నిర్మల్ జిల్లాదముధోల్** మండల ప్రతినిధి: కత్తి దశరథ్ । తేదీ: 22-09-2026 ముధోల్ మండలం గన్నోరా గ్రామంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. గ్రామం మొత్తం ఏకమై ప్రతిష్టించిన ఏకైక గణపతి నిమజ్జనం మంగళవారం భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరిగింది. లడ్డు వేలం పాటలో కొత్త కాపు శ్రీకాంత్ రెడ్డి మరియు సంధ్యారాణి సి ఆర్ పి, డ్వాక్రా మహిళ: గణపతి ప్రతిష్టాపన అనంతరం నిర్వహించిన లడ్డు వేలం పాట కార్యక్రమం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ వేలం పాటలో గన్నోరా గ్రామానికి చెందిన కొత్త కాపు శ్రీకాంత్ రెడ్డి మరియు సంధ్యారాణి సి ఆర్ పి, డ్వాక్రా మహిళ గ్రామం గన్నోరా వారు లడ్డును దక్కించుకున్నారు. భక్తిశ్రద్ధలతో లడ్డును సొంతం చేసుకున్న వారిని గ్రామస్తులు అభినందించారు. ఉదయం మహిళలు ప్రత్యేక పూజలు, వాయినాలు సమర్పించిన అనంతరం మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు, యువకుల కోలాట నృత్యాల మధ్య శోభాయాత్ర ప్రారంభమైంది. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో గ్రామం మార్మోగింది. గతంలో వాడవాడల గణపతులు పెట్టడం వల్ల గొడవలు జరిగేవని, ఈసారి ఒకే గణపతి, ఒకే నిమజ్జనం కావడంతో ప్రశాంతంగా జరిగిందని గ్రామ పెద్దలు తెలిపారు. ముధోల్ ూ× బిట్ల పెర్సిస్ గారికి ఘన సన్మానం: నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ముధోల్ మండల ఎస్సై బిట్ల పెర్సిస్ గారిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ అప్పలరాజు, ఉపసర్పంచ్ ఈరన్న, మాజీ సర్పంచ్ కిష్టయ్య మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో, మహాన్ న్యూస్ రిపోర్టర్ కత్తి దశరథ్ సమక్షంలో శాలువా కప్పి సత్కరించారు. సాయంత్రం స్థానిక చెరువు వద్ద గణనాథుడిని గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.



**ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** అమీన్పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గారు దర్శించుకున్నారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ,ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కవితా శ్రీనివాస్ రెడ్డి, బిజిలి రాజు ,సీనియర్ నాయకులు చౌటకూరి బాల్రెడ్డి, దాస్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు అత్యంత సన్నిహితుడు నా ఆత్మీయ సోదరుడు స్వర్గీయ భీమనపల్లి అంజన్న గారి దశదినకర్మలో అందరూ పాల్గొనాలని మీ కర్నాటి

తేదీ, 23,9,2026, బుధవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మహేశ్వరం మండల కేంద్రంలోని పాత సినిమా టాకీస్ ఎస్ వి జె ఫంక్షన్ హాల్ లో జరుగు దశదినకర్మకు అంజన్న గారి ఆత్మీయ సోదరులు మరియు కుల బాంధవులు అందరూ పాల్గొనాలని కోరుకుంటూ అంజన్న గారి ఆత్మీయ సోదరుడు సుమారు 50 సంవత్సరముల నుండి ఒక అన్నదమ్ముల వలె ఒక ఆత్మీయ సోదరుల వలె అన్నగారు నిమ్స్ హాస్పిటల్ లో చేరిన తొలి రోజు నేను పోవడం జరిగింది అన్నగారితో మాట్లాడడం జరిగింది మళ్ళీ సాయంత్రం 6 గంటల 22 నిమిషములకు అంజన్న గారు స్వయంగా ఫోన్ చేసి అరే మనోహర్ నాకు కొంచెం మంచిగా అయింది రా నేను ఈ రెండు రోజులలో మహేశ్వరం వస్తాను రా అని ఆ యొక్క తీపి కవరు అన్నగారు నాకు శనివారం సాయంత్రం చేయడం జరిగింది మరి ఆదివారం రాత్రి అందాజ తొమ్మిది గంటలకు అంజన్న గారి చిన్న కుమారుడు సాయి కుమార్ నాతో ఫోన్ చేసి కాక నాయనా ఇప్పుడే చనిపోయినాడు అని చెప్పిన మరుక్షణం నా చెవిలో ఆ యొక్క భయంకరమైన శబ్దం ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నాను మరియు రేపు జరిగే దశదినకర్మ కార్యక్రమానికి కుల బాంధవులు మరియు అంజన్న గారి స్నేహితులు అంజన్న గారి కుటుంబ సభ్యులు మరియు పద్మశాలి సమాజం నేత సమాజం చేనేత సమాజం అందరూ పాల్గొని అంజన్న గారి ఆత్మ శాంతించాలని కోరుకుంటూ అంజన్న గారి దశదినకర్మలో మనమందరం పాల్గొని అంజన్న గారి ఆత్మ శాంతించాలని కోరుకుంటూ వచ్చిన అతిథులు అందరు కూడా అంజన్న గారికి పూలమాలలు వేసి పూలతో సంతాపం ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించి భోజన తాంబూలాలు స్వీకరించి వెళ్లాలని కోరుకుంటూ అంజన్న గారి ఆత్మీయ సోదరుడు సుమారు 50 సంవత్సరముల నుండి సుదీర్ఘం గా స్నేహం చేసిన మేమిద్దరం మహేశ్వరం గ్రామంలో మహేశ్వరం మండలంలో 1975లో కా భాష నేర్చిన మేమిద్దరం అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అంజన్న ఆత్మ శాంతించాలని కోరుకుంటూ ఓం శాంతి ఓం శాంతి స్వర్గలోక ప్రాప్తిరస్తు, అందరూ సకాలంలో పాల్గొనాలని అంజన్న గారి కుటుంబ సభ్యులకు అంజన్న గారి కొడుకులు కోడళ్ళకు మనవలు మనవరాళ్లకు అందరికీ ఆ భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం




## దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ



**మహాన్ న్యూస్,దుబ్బాక:సెప్టెంబర్ 22:** దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో శ్రీ సిద్ధివినాయక నవరాత్రి ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి విచ్చేసిన రోగులు, వారి సహాయకులు మరియు స్థానికులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్ మాట్లాడుతూ... వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆసుపత్రి వర్గాల సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డీజెఎఫ్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు

మహాసభలకు హాజరు కావాలని డీజెఎఫ్ నాయకుల ఆహ్వానం



**పటాన్‌చెరు, ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి.** 9966132767 సెప్టెంబర్ 22: దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని డీజెఎఫ్ నాయకులు మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న మహాసభల పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. డీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి డీజెఎఫ్ ముందుంటుందని తెలిపారు. దళిత జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అర్హులకు ఉచిత బస్, రైలు పాసులు, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించడంతో పాటు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, పుల్కల్ మండల డీజెఎఫ్ అధ్యక్షుడు రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీజెఎఫ్ నాయకులు కోరారు.

## శ్రీ రామలింగాచౌడేశ్వరి ఆలయంలో శ్రావణమాసం ముగింపు వేడుకలు

భజన కార్యక్రమంలో పాల్గొన్న

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22** సదాశివపేట పట్టణంలోని హాట్కర్పేట్‌లో కొలువుదీరిన అతి పురాతనమైన శ్రీ రామలింగాచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాల ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

శ్రావణమాసం ముగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో గడిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆలయ సంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నోరా గ్రామంలోఅంగరంగ వైభవంగా ఏక మట్టి గణపతి నిమజ్జనం - ఐక్యత చాటిన గ్రామస్తులు



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ: 22-09-2026 । నిర్మల్ జిల్లా, ముధోల్ మండల ప్రతినిధి - కత్తి దశరథ్ ముధోల్: నిర్మల్ జిల్లా ముధోల్ మండలం గన్నోరా గ్రామంలో ప్రతిష్టించిన ఏకైక గణపతి నిమజ్జనం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామం మొత్తం ఏకమై ఒకే గణపతిని ప్రతిష్టించిన గన్నోరా గ్రామస్తులు, నిమజ్జనంలోనూ అదే ఐక్యతను చాటుకున్నారు. ఉదయం గణపతికి మహిళలు ప్రత్యేక పూజలు, వాయినాలు సమర్పించిన అనంతరం మంగళ వాయిద్యాలు, డప్పు వాయిద్యాలు, యువకుల కోలాట నృత్యాల మధ్య శోభాయాత్ర ప్రారంభమైంది. "గణపతి బప్పా మోరియా, అగలే బరస్ తూ జల్దీ ఆ" అంటూ భక్తుల నినాదాలతో గన్నోరా గ్రామం మార్మోగింది. గ్రామంలోని ప్రతి వీధి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి శోభాయాత్రలో పాల్గొన్నారు. గతంలో వాడవాడల గణపతులు, వేర్వేరు నిమజ్జనాల వల్ల గొడవలు జరిగేవని, ఈసారి ఒకే గణపతి, ఒకే నిమజ్జనం కావడంతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేయాలని ఎస్సై బట్ల పెరిస్సాస్ మరియు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దల కు తెలిపారు. సాయంత్రం స్థానిక చెరువు వద్ద వేద మంత్రోచ్చారణల మధ్య గణనాథుడిని గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.లు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన ఫౌండేషన్ అధ్యక్షులు దాసరి మధు మరియు ఫౌండేషన్ సభ్యులు.



**సెప్టెంబర్ 22 ఎం నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** వినాయక చవితి పర్వదినాల సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, శాంతినగర్, బండ్లగూడ, ఆల్విన్ కాలనీ, జేపీ కాలనీ వినాయక మండపాలను, మరియు అక్కడ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలలో వీణ= ఫౌండేషన్ అధ్యక్షులు మధు మరియు సభ్యులు ప్రవీణ్, విక్రమ్, ప్రణీత్, వినయ్ పాల్గొన్నారు. అలాగే శాంతినగర్ లోని సోమశేఖర్ గారి మనవరాలు పట్టు వల్లేలా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండపాల నిర్వాహకులు, భక్తులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ ఉత్సవాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

# ఆదిలాబాద్ రిమ్స్ లో ఘోర అగ్నిప్రమాదం ముగ్గురు శిశువులు మృతి,మరో ముగ్గురు శిశువుల పరిస్థితి విషమం.

రిమ్స్ ను పరిశీలించిన కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్. సీఎం సీరియస్. సమగ్ర విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్. మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక.తేది:22-9-2026.
ఆదిలాబాద్.ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది.నవజాత శిశువుల ప్రత్యేక సంరక్షణ విభాగంలో ( ఎస్ ఎన్ సీ యూ) లో ఏసీ పేలడంతో ముగ్గురు శిశువులు మరణించిన ఘటన సంచలనం సృష్టించింది.ఇందులోఇచ్చోడకు చెందిన ఐదు రోజుల శిశువు మృతి చెందింది.మరో ముగ్గురు శిశువుల పరిస్థితి విషమంగా ఉంది.ప్రమాద సమయంలో వార్డులో మొత్తం 27 మంది నవ జాత చిన్నారులు ఉన్న ట్లు జిల్లా కలెక్టర్ రాజార్షిషా తెలిపారు.గాయాల పాలైన వారిని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు.ఎస్, ఎన్, సీ, యూ లో దిట్టమైన పొగ వ్యాపించడంతో ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి విద్యుత్ సరఫరా నిలిపి వేశారు.అనంతరం చిన్నారులను చాకచక్యంగా ఆ వార్డు నుండి ఇతర వార్డులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ సంఘటనలో ఓ శిశువు అక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న మరో ఇద్దరు



చిన్నారులు మరణించారని రిమ్స్ అధికారులు తెలిపారు.విషయం తెలుసుకున్న కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఎస్, ఎన్, సీ, యూ విభాగాన్ని పరిశీలించి అక్కడున్న వైద్యులు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, చికిత్స పొందుతున్న చిన్నారుల స్థితిగతుల పై ఆరాతీశారు.ప్రమాదానికిగల అసలు కారణం ఏసీ పేలడమా, విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్టా అన్నవిషయంపై పోలీసులు, అధికారులు విచారణ చేపట్టారు. ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి. రిమ్స్ ఎస్, ఎన్,



సీ,యూ విభాగంలో జరిగిన అగ్నిప్రమాదం పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు చన్నారుల మృతి బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని,వారి ఆరోగ్య పరిస్తితి పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ప్రమాదానికి దారితీసిన కారణాల పై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు.

## నాగిరెడ్డిపల్లిలో గణేశ్ నిమజ్జన రథయాత్రకు జనం జాతర!

**హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవం** దప్పుల సప్పులు.. భక్తుల నినాదాలు.. కన్నులపండువగా సాగిన గణనాథుడి రథయాత్ర కోహిర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణేశుని నిమజ్జనోత్సవం కన్నులపండువగా జరిగింది. గణనాథుడి రథయాత్రకు గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలిరావడంతో నాగిరెడ్డిపల్లి వీధులు జనసంద్రమయ్యాయి. యువత, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు



పెద్ద సంఖ్యలో పాల్గొని 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తి నినాదాలతో రథయాత్రను ముందుకు సాగించారు. నిమజ్జనోత్సవంలో భాగంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భారీ రథయాత్రను నిర్వహించారు. దప్పుల సప్పులు, భక్తి గీతాలు, నినాదాలతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యువత ఉత్సాహంగా పాల్గొంటూ రథయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్నదానం.. సన్మానాలతో ప్రత్యేకత హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించారు. భజన బృందాలు, భక్తులను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని గ్రామ పెద్దలు, యువత, భక్తులు ఆకాంక్షించారు. భక్తుల సందడి, యువత ఉత్సాహం, డప్పుల మోత మధ్య గణేశుని రథయాత్ర నిమజ్జనం కోసం ముందుకు సాగింది. హనుమాన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిమజ్జనోత్సవం నాగిరెడ్డిపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## 'ఉగ్రవాదంపై ప్రకటనలు కావు చర్యలు ముఖ్యం'

సరిహద్దు ఉగ్రవాదంపై పాకిస్థాన్ విశ్వసనీయమైన చర్యలు తీసుకునే వరకు ఆ దేశం చేస్తున్న ప్రకటనలను ప్రపంచం నమ్మదని భారత్ స్పష్టం చేసింది. మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదం, బంగ్లాదేశ్, జపాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, అమెరికా తీసుకొస్తున్న చట్టం, నేపాల్‌లో వరదల్లో గల్లంతైన భారతీయులు గుర్తింపు వంటి అంశాల గురించి స్పందించారు. పాకిస్థాన్ డిఫెన్స్ ఫోర్సెస్ చీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ ఇటీవల ఉగ్రవాదాన్ని తుదముట్టిస్తామని, అందుకు తమ సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారత్ వైఖరి ఏంటి అని విలేకరులు ప్రశ్నించగా జైస్వాల్ స్పందించారు. పాకిస్థాన్ మాటలతో చెబితే సరిపోదని, తమ మాటలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు అత్యంత నిబద్ధత చూపించాలని అన్నారు. ఆచరణాత్మకంగా విశ్వసనీయ చర్యలు తీసుకున్నప్పుడే అంతర్జాతీయ సమాజం పాక్ ప్రకటనల్ని నమ్ముతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో పాకిస్థాన్ కొన్ని అంతర్జాతీయ న్యాయపరమైన నిర్ణయాల్ని తమకు అనుకూలంగా ప్రచారం చేసుకుంటోందన్న ప్రశ్నపైనా జైస్వాల్ స్పందించారు. పాకిస్థాన్‌కు వాస్తవాల్ని వక్రీకరించడం, అబద్ధాలను ప్రచారం చేయడం అలవాటేనని అన్నారు. 'పాక్ మంత్రి చెబుతున్నట్లుగా అది పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ (పీసీఏ) అధికారిక తీర్పు కాదు. అది చట్టవిరుద్ధంగా ఏర్పాటైన ఒక కోర్టు ఇచ్చిన తీర్పు. వాస్తవాల్ని దాచిపెట్టేందుకు పాక్ చేస్తున్న ఇది మరో ప్రయత్నం మాత్రమే.' అని జైస్వాల్ వివరించారు.

### అఫ్గాన్‌లో పాక్ దాడులు- ఖండించిన భారత్

మరోవైపు అఫ్గానిస్థాన్‌లోని కునార్, పక్తికా ప్రావిన్సులపై పాకిస్థాన్ చేపట్టిన వైమానిక దాడులను కూడా భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో పలువురు పౌరులు మరణించారని, మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నామని జైస్వాల్ అన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి దాడులతో పాకిస్థాన్- ప్రాంతీయంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని స్పష్టం చేశారు. అఫ్గాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు.

### బంగ్లాదేశ్‌తో సానుకూల సంబంధాల్ని కోరుకుంటున్నాం

ఇదే మీడియా సమావేశంలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలపై కూడా ఎంఈఏ తన వైఖరిని వెల్లడించింది. ఆ దేశంతో సానుకూల, నిర్మాణాత్మక, దీర్ఘకాల సంబంధాలను భారత్ కోరుకుంటోందని రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. జోధ్‌పుర్ వేదికగా సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 12 వరకు భారత వాయుసేన నిర్వహించనున్న తరంగ్ శక్తి వైమానిక విన్యాసాల్లో బంగ్లాదేశ్ కూడా పాల్గొనసుండటం శుభ పరిణామమని అన్నారు. ఈ నేపథ్యంలోనే బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాల గురించి ప్రస్తావించారు. మరోవైపు జపాన్‌తో పార్లమెంటరీ స్థాయిలో పరస్పర చర్చలు కొనసాగుతున్నాయని ఎంఈఏ వెల్లడించింది. నేపాల్‌లో ఇటీవల ఘోర విపత్తులో పలువురు భారతీయులు కూడా గల్లంతయ్యారు. ఈ క్రమంలో గల్లంతైన భారతీయుల గుర్తింపు కోసం కేంద్రం ప్రయత్నాలు కొనసాగిస్తోందని వీజూా స్పష్టం చేసింది. నేపాల్‌లో గల్లంతైన 275 మంది భారతీయులతో పాటు, భారత సంతతికి చెందిన వారి కోసం శోధిస్తున్నట్లు తెలిపారు. భారత ఫోరెన్సిక్ టీమ్ కాఠ్‌మాండూలోని ల్యాబ్‌లలో 3 వేల శాంపిల్స్ ఆధారంగా, 1200 డీఎన్ఏ ప్రొఫైల్స్‌ను రూపొందించిందని, దీనికి సంబంధించి పరిశోధన కొనసాగుతోందని పేర్కొన్నారు.

## లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 22 విలేఖరి రవీందర్ గౌడ్ కుర్ర.** మంగళవారం రోజున లేని నగర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో లడ్డును వేలం వేయగా, పెద్ద లడ్డు నాగేశ్వరరావు, చిన్న లడ్డు జాఫర్ బాయ్, కలశం చంద్రశేఖర్ పాట రూపంలో వేలంపాట ద్వారా అదృష్టాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ తారా సింగ్ నాయకులు రవీందర్ రెడ్డి వెంకట్ రెడ్డి తౌరియా, వనం రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో 40 వేల మొక్కలు నాటాం

**: జిల్లా విద్యాధికారి**

**మహాన్ న్యూస్( సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ :22)** తాళ్లపల్లిలో ఘనంగా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం సంగారెడ్డి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి రోహిణి తెలిపారు.




మంగళవారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పరిధిలో సుమారు 40 వేల మొక్కలను నాటినట్లు ఆమె పేర్కొన్నారు. మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులతో 'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీలు నిర్వహించి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పాఠశాలల ఆవరణల్లో నాటిన ప్రతి మొక్కను ఉపాధ్యాయులు బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. తాళ్లపల్లిలో ప్రత్యేక కార్యక్రమం సంగారెడ్డి జిల్లాలోని తాళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తల్లుల పేర్లపై మొక్కలు నాటించి, ప్రతి విద్యార్థికి ఒక మొక్కను అందజేశారు. మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. అనంతరం విద్యార్థులతో 'స్వచ్ఛతా హీ సేవా' ర్యాలీ నిర్వహించి గ్రామంలో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ లింబాజి, ఎంపీడీవో కుమారి, ఎంఈవో విద్యాసాగర్, సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారుర్శి రాజారెడ్డి, సాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో లడ్డును వేలం వేయగా, పెద్ద లడ్డు నాగేశ్వరరావు, చిన్న లడ్డు జాఫర్ బాయ్, కలశం చంద్రశేఖర్ పాట రూపంలో వేలంపాట ద్వారా అదృష్టాన్ని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ తారా సింగ్ నాయకులు రవీందర్ రెడ్డి వెంకట్ రెడ్డి తౌరియా, వనం రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రిలీఫ్ ఫండ్--- బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే శ్రీ కె.పి వివేకా నందు ద్వారా మంజూరు.

**మహాను న్యూస్ సెప్టెంబర్ 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**
కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద ద్వారా ముఖ్యమంత్రి సహా నిధి నుండి మంజూరైన 1,50,000 రూపాయల ఎల్ఓసిని జీడిమెట్ల 132వ డివిజన్ నియర్ వేణుగోపాలస్వామి టెంపుల్




కుత్బుల్లాపూర్ కు చెందిన పో కల్కర్ సుకన్య వై/ ఆపు పి నర్సింగారావుకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శ్రీ వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి అవసరమైన సమయానికి అండగా నిలవడమే బి ఆర్ ఎస్ ప్రజాసేవ లక్ష్యమని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ సిఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద గారికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో 132వ డివిజన్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమగ్న ఉత్సవాల సందర్భంలో



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :22-9-2026** నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. గన్నోరా గ్రామంలో సర్పంచ్ అప్పలరాజు ఉప సర్పంచ్ ఈరన్న మరియు మాజీ సర్పంచ్ కిష్టయ్య మరియు గ్రామ పెద్దలు వీడీసీ మెంబర్లు ఎస్సై బిట్ల పెర్సేస్ గారికి శాల్వాతో సన్మానించడం జరిగినది మరియు ఎస్సై బిట్ల పెర్సెస్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు మద్యం సేవించకుండా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని గ్రామ పెద్దలకు తెలియజేయడం జరిగినది


## ఐబీ వినాయక మండపాన్ని సందర్శించిన జగ్గారెడ్డి



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 22** సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై నిర్వాహకులు, స్థానిక నాయకులతో చర్చించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జగ్గారెడ్డి గారు సూచించారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా శ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు

9వ రోజున ఘనంగా సామూహిక కుంకుమార్చన.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబర్ 22:** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య 9వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కుంకుమార్చనలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారాంపల్లి గ్రామానికి చెందిన భజన సంఘం సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తి వాతావరణంతో మార్మోగింది. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కత్తి కార్తిక గౌడ్ స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు.నవరాత్రి ఉత్సవాలకు రోజురోజుకూ భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతూ తీర్థప్రసాదాలు స్వీకరిస్తుండటం ఆనందంగా ఉందని కత్తి కార్తిక గౌడ్ అక్కగారు తెలిపారు.

## కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిజెపి నాయకులు.



**మహాను న్యూస్ మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** సెప్టెంబర్ 22న భారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు మహిళ నాయకులతో కలిసి కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి బిజెపి నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కుత్బుల్లాపూర్ మాజీ మహిళా మండలి అధ్యక్షురాలు జి సప్న, గడ్డం గాయత్రి, మమత రాదా, దూలపల్లి డివిజన్ అధ్యక్షులు శివకుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసన్నకుమార్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఇ లేశ్ యాదవ్ కుత్బుల్లాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ శివాజీ నాగరాజు సాయి యాదవ్ ఓ బి సి సెల్ డివిజన్ అధ్యక్షులు రామ్ యాదవ్ తిరుపతిరావు సిహెచ్ నాగరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ నాయక్ వెంకటేష్ నవీన్ కుమార్ అనిత తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# "మన అంగన్‌వాడీ... మన బాధ్యత"
# 9వ జాతీయ పోషణ మాసం థీమ్ ఆవిష్కరణ








పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం: అదనపు కలెక్టర్ శ్రీమతి డాక్టర్ కే.కిరణ్మయి ఐ.ఏ.ఎస్. రంగారెడ్డి జిల్లాలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలకు సంబంధించిన "మన అంగన్‌వాడీ... మన బాధ్యత" అనే థీమ్‌ను అదనపు జిల్లా కలెక్టర్ శ్రీమతి డాక్టర్ కే.కిరణ్మయి ఐ.ఏ.ఎస్. ఆవిష్కరించారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, తగినంత ప్రోటీన్‌తో కూడిన ఆహారం తీసుకునేలా కుటుంబాల్లో అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా ప్రాథమిక విద్య, బాలల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్యం మరియు పోషణకు కీలక కేంద్రాలుగా పని ప్రతి ఇంటికీ చేరేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జి. శాంతిశ్రీ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాజెక్టుల పరిధిలో పోషకాహారం, ఆహార వైవిధ్యం, ఆరోగ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల్లో అందించే వేడి వండిన భోజనం (ఎజవీ) నాణ్యత, పోషక విలువలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ సేవలపై ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంతో పాటు ప్రధానమంత్రి మాతృ వందన యోజన (ఫ్రీవీవీవ్) ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన అలవాట్లపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆనందదాయకమైన వాతావరణంలో ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం అందించినప్పుడే చిన్నారుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యాశాఖ, అంగన్‌వాడీ కేంద్రాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడం ద్వారా పిల్లల ఆరోగ్యం, అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచవచ్చన్నారు. ఆటలు, కథలు, పాటలు, పరస్పర చర్యల ద్వారా చిన్నారుల్లో సామాజిక, మానసిక అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ (ఇబ్రహీంపట్నం) శ్రీమతి సూర్యరత్న, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీ రమేష్, సీడీపీఓలు శ్రీమతి వెన్నెల, శ్రీమతి కాంతిరేఖ, శ్రీమతి రేణుక, శ్రీమతి హసీబా, శ్రీమతి కవిత, శ్రీమతి ఉదయ, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త డి. శ్రీనివాస్, బ్లాక్ కోఆర్డినేటర్లు కె. శ్రీనివాస్ (ఇబ్రహీంపట్నం), ఎన్. శ్రీనివాస్ (చేవెళ్ల), ఎ. యాదగిరి (హయత్‌నగర్), సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్‌లో పెన్షన్ దరఖాస్తుల పరిశీలన

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు**



**మహాన్ న్యూస్, దుబ్బాక, సెప్టెంబరు 22:** గ్రామంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను అక్బర్‌పేట-భూంపల్లి మండల ఎంఈఓ, బొప్పాపూర్ ప్రత్యేక అధికారి అంజయ్యగౌడ్ మంగళవారం పరిశీలించారు. దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి క్షేత్రస్థాయిలో వివరాలను సేకరించి, అర్హతలను ధ్రువీకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొక్క నాటిన అధికారులు అనంతరం బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాలలో 'మా కే నామ్ పే ఏక్ పెడ్' కార్యక్రమంలో భాగంగా అంజయ్యగౌడ్ మొక్క నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఎంయూపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాధిక, ఉపాధ్యాయులు సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట్, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఈరోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలిసిన మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్

ఈరోజు తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంతవాసి నల్లమల్ల పులిబిడ్డ నిన్ను మరువదు మా పద్మశాలి బిడ్డ అనే నినాదంతో ఈరోజు తెలంగాణ సచివాలయంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ముఖ్యమంత్రి గారి గురించి వేచి చూసిన పద్మశాలి సమాజం మా నేత సమాజం మా చేనేత సమాజం ముఖ్యమంత్రి గారిని కలవడం ముఖ్య ఉద్దేశం ఏమిటి అనగా మా జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ గారి 33 జిల్లాల 33 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి మేమందరము పాల్గొనడం జరిగింది ముఖ్యమంత్రి గారి అనుమతిని కోరిన నా పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం తెలంగాణ ఖనిజా అభివృద్ధి శాఖ చైర్పర్సన్ ఈరవత్రి అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో మరియు మా మహేశ్వర ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో మా పద్మశాలి సమాజాన్ని ముఖ్యమంత్రి గారికి పరిచయం చేసిన ముద్దుబిడ్డ కిచ్చనగర్ లక్ష్మారెడ్డి గారు మరియు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నా తమ్ముడు పున్న గణేష్ గారి ఆధ్వర్యంలో మేమందరము ముఖ్యమంత్రి గారిని కలవడం సంతోషకరం పున్న గణేష్ గారి ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మేమందరం సుమారు 50 నుండి 60 మందిని పద్మశాలి పద్మశాలి ప్రజా ప్రతినిధులము మరియు వరంగల్ ముద్దుబిడ్డ మా పద్మశాలి సోదరి మాజీ మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు నా చెల్లెలు ప్రస్తుతం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ గా విధులు నిర్వహిస్తున్న నా చెల్లెలు గుండు సుధారాణి గారు వారితో పాటు మా బావగారు గుండు ప్రభాకర్ గారు వారిద్దరి ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని తన భుజస్కందాలపై మోసుకుంటూ మూడు పర్యాయాలు కూడా ముఖ్యమంత్రి గారి దర్శనం లభించకపోవడంతో ఈరోజు లభించడం జరిగింది దానికి నేను సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరిస్తా ఉన్నాను ముఖ్యమంత్రి గారిని కలవడానికి ప్రయత్నించిన నా పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం తెలంగాణ ఖనిజ అభివృద్ధి శాఖ చైర్పర్సన్ ఈరవత్రి అనిల్ కుమార్ గారు మరియు మా ప్రాంత వాసి మహేశ్వరం ఇన్చార్జిగా వ్యవహరిస్తున కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారు వీరితోపాటు ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నా పద్మశాలి ముద్దుబిడ్డ పున్న గణేష్ గారి ఆధ్వర్యంలో మేమందరం కూడా ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది ముఖ్యమంత్రి గారిని కలవడం అంటే మామూలు విషయం కాదు ఈరోజు మా పద్మశాలి సమాజం మా నేత సమాజం మా చేనేత సమాజం అందరూ కూడా ముఖ్యమంత్రివర్యులు మా ప్రాంతవాసి మా కల్వకుర్తి వాసి మా మాడుగుల అల్లుడుగా మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత టీచర్స్ సిటీ అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి అత్యంత సన్నిహితులుగా ఒక గురు శిష్యులుగా మా ప్రాంతాన్ని ప్రపంచ చరిత్రలో లిఖించబడుతున్న పాలమూరు ముద్దుబిడ్డ నల్ల మల్ల ముద్దు బిడ్డకు అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ మరియు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం ప్రాంతానికి చెందినటువంటి కర్నాటి మనోహర్ గారు భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌర అధ్యక్షులు యువ ముఖ్యమంత్రి గారితో కలవడం మా జాతికి మా నేతకు మా చేనేతకు చాలా సంతోషకర విషయం అని తెలిపిస్తున్నాను. మరి ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి మా పద్మశాలి ముద్దుబిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ చైర్పర్సన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి మా పద్మశాలి ముద్దుబిడ్డ మాజీ శాసనసభ్యులు ఈరా వత్రి అనిల్ కుమార్ గారికి మరియు మహేశ్వరం నియోజకవర్గం బాధ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారికి అలాగే ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నా తమ్ముడు పున్న గణేష్ గారికి మరియు దీప భాస్కర్ రెడ్డి గారికి మా అందరి తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీ అభిమాన నాయకుడు ఈరోజు గౌరవ యువ ముఖ్యమంత్రి గారిని కలవడం నా అదృష్టంగా భావిస్తా ఉన్నాను ప్రస్తుతం నా యొక్క వయస్సు 72 సంవత్సరములు ఈ వయస్సులో నల్లమల్ల పులిబిడ్డను కలవడం నా అదృష్టంగా భావిస్తా ఉన్నాను మరి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి ముఖ్య నాయకులు మాజీ శాసనసభ్యులు అనిల్ కుమార్ గారు మరియు అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం అఖిల భారత పద్మశాలి మహిళా అధ్యక్షురాలు వనం దుశ్యాంతల మరియు తెలంగాణ పద్మశాలి సంఘం



మహిళా అధ్యక్షురాలు గుంటగరూప గ్రేటర్ హైదరాబాద్ సంఘం మహిళా అధ్యక్షురాలు ఫోరండ్ల శారద ముఖ్య అతిథి గుండు సుధారాణి గారు గుండు ప్రభాకర్ రావు గారు కర్నాటి ధనుంజయ గారు కమర్తపు మురళి వల్లకాటి రాజ్ కుమార్ ప్రొఫెసర్ తడక యాదగిరి రాపోలు సుధాకర్ జిల్లా జగనాదం పున్న గణేష్ పున్న నిర్మల వర్ణలీల నోముల రాంప్రకాష్ గుజ్జ సత్యం గుర్రం శ్రవణ్ కుమార్ కౌకుంట రవితేజ గడ్డం లక్ష్మీనారాయణ పుట్ట పాండురంగయ్య అవ్వరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు ఇంత మంచి కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపిన ఈ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు మరియు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి శాఖ చైర్పర్సన్ ఈరవత్రి అనిల్ కుమార్ గారికి మరియు వరంగల్ మాజీ మేయర్ ప్రస్తుతం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు నా చెల్లెలు గుండు సుధారాణి గారికి గుండు ప్రభాకర్ మా బావగారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరి మా చెల్లికి మా బావకు పాదాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వర ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఈరోజు తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలుసుకోవడానికి విచ్చేసిన పద్మశాలి ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాళ్ళు



ఈరోజు తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని పద్మశాలి ప్రజాప్రతినిధులు మరియు మహిళా నాయకురాళ్ళు అందరూ ఈరోజు ముఖ్యమంత్రి గారిని కలవడానికి రావడం జరిగింది మరియు వారి యొక్క సీఎం పేషీలో వేచి ఉన్న మా అక్క వరంగల్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్పర్సన్ గుండు సుధారాణి గారు మరియు వారితోపాటు మా బావగారు గుండు ప్రభాకర్ గారు మరియు వీరితో పాటు నేను అనగా కర్నాటి మనోహర్ మహేశ్వరం మేమందరంసుమారు 50 నుండి 60 మంది పద్మశాలి ప్రజా ప్రతినిధులు పద్మశాలి సంఘం నాయకులు నేత నాయకులు చేనేత నాయకులు మా తెలంగాణ పద్మశాలి ప్రజాప్రతినిధులు మరియు ఈ కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు ప్రస్తుతం తెలంగాణ ఖనిజ అభివృద్ధి చైర్పర్సన్ ఈరా వత్రిఅనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో కలవడం జరిగింది ముఖ్యమంత్రి గారిని కలవబోతున్న ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పున్న గణేష్ గారి ఆధ్వర్యంలో మేమందరము రావడం జరిగింది మరియు ముఖ్యమంత్రి గారి అనుమతిని కోరిన మాజీ శాసనసభ్యులు ఈరవత్రి అనిల్ గారు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ పెద్దలు మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారిని ఈరోజు కలుసుకోవడం జరుగుతుంది మా అందరికీ భోజనాలు వడ్డించిన ముఖ్యమంత్రి పేషీ నుండి వారి యొక్క స్టాఫ్ మా అందరికీ భోజనాలు వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడ కామర్థపు మురళి మరియు వల్లకాటి రాజ్ కుమార్ ఆల్ ఇండియా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం అఖిలభారత మహిళా అధ్యక్షురాలు వనం దుశ్యాంతల తెలంగాణ మహిళా అధ్యక్షురాలు గుంటక రూప మరియు గుజ్జ సత్యం కౌకుంట్ల రవితేజ గుర్రం శ్రవణ్ కుమార్ పెద్దలు గడ్డం లక్ష్మీనారాయణ రాపోలు సుధాకర్ తదితర నాయకులు చాలామంది మహిళ నాయకురాలు పాల్గొన్న ఈ రోజు ముఖ్యమంత్రి గారిని కలవడంలో అందరం కలుసుకోవడం చాలా సంతోషకర మైన విషయం తీరం దాస్ యాదగిరి ప్రొఫెసర్ తడక యాదగిరి అందరం పాల్గొని ముఖ్యమంత్రి గారితో ముఖాముఖి చర్చించడం జరిగింది. మీ అందరి అభిమాని కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ గౌరవ అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు పోరండ్ల శారద, ఊరుకొండ రమాదేవి, కర్నాటి ధనంజయ, జిల్లా జగన్నాథం, పున్న నిర్మల, నోముల రాంప్రకాష్, గుజ్జ సత్యం, గడ్డం లక్ష్మీనారాయణ, పుట్ట పాండురంగయ్య, అవ్వరుభాస్కర్, ఇంకా చాలామంది పద్మశాలి ముఖ్యులు పద్మశాలి ప్రజాప్రతినిధులు పద్మశాలి సమాజం తరఫున నేత సమాజం తరఫున చేనేత సమాజం తరఫున అందరి కలయిక చాలా సంతోషపరిచింది ముఖ్యమంత్రి గారు కూడా చాలా సంతోషం వ్యక్తపరిచారు వారి యొక్క ఆనందానికి అవధులు లేవు అని చెప్పడానికి నేనే ప్రక్కన ఉన్నాను నేను ముఖ్యమంత్రి గారిని సొంతంగా పరిచయం చేసుకొని కర్నాటి మనోహర్ మహేశ్వరం అనగానే అందరిని ఆపడం జరిగింది ఒక్క నిమిషం నాతో స్వయంగా మేమిద్దరమే ఫోటో దిగడం నా అదృష్టంగా భావిస్తున్నాను మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం

## చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలి

-మొదటిపేజీ తరువాయి

మంచి భోజనం అందిస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అత్యాచార బాధితులకు పరిహారాన్ని గ్రీన్‌ఛానల్ ద్వారా విడుదల చేయిస్తున్నామని పేర్కొన్నారు. పిల్లలను చదువు, క్రీడలవైపు ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. సొంత తల్లిలా ప్రేమ చూపించిన ఇందిరమ్మను ఇప్పటికీ మరిచిపోలేదని, 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదని కొనియాడారు. ఇందిరా గాంధీ స్ఫూర్తితోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని, బడ్జెట్?లో జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయిస్తున్నామని, ప్రభుత్వం ఈ వర్గాల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి తెలంగాణలో సన్న బియ్యం అందిస్తున్నామని, సన్న బియ్యంతో దళిత, గిరిజన వర్గాలకు మంచి భోజనం అందించగలుగుతున్నామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అత్యాచార ఘటనలపై ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందిస్తోందని, బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్?తో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని అధికారులను ఆదేశిస్తున్నానని వెల్లడించారు. చదువొక్కటే జీవితాలను మారుస్తుందని, అట్టడుగు వర్గాలను చదువు వైపు నడిపించకపోతే సమస్య పరిష్కారం కాదని, పిల్లల్ని చదువు వైపు, క్రీడలవైపు ప్రోత్సహించాలని సీఎం కోరారు. రాజకీయాలకి అతీతంగా ఈ వర్గాల అభివృద్ధి చేసుకుందమని, ఈ ప్రభుత్వం మీది మీ కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకలుగా విమానాశ్రయాలు..

-మొదటిపేజీ తరువాయి

అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న సీఎం.. విమానాశ్రయాల కాంపౌండ్ వాల్ సమీపం నుంచి రహదారులు నిర్మించి, వాటిని జిల్లా, రాష్ట్ర, జాతీయ రహదారులకు అనుసంధానం చేయాలని సూచించారు. విమానాశ్రయాలకు వచ్చే, వెళ్లే రహదారులు విశాలంగా ఉండటంతో పాటు సమీపంలోని ప్రధాన రహదారులతో అనుసంధానమయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వివిధ శాఖలు విడివిడిగా పనులు చేపట్టడం వల్ల సమన్వయ లోపంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. విద్యుత్, ఆర్‌అండ్‌బీ, తాగునీటి సరఫరా, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, బీఎస్‌ఎన్‌ఎల్ అధికారులతో కూడా చర్చించాలని సూచించారు. అన్ని పనులను ఏకకాలంలో చేపట్టేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

## రామమందిరంలో 105 సార్లు విరాళాల చోరీ

అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కీలక విషయాలను గుర్తించింది. ఆలయంలోని నగదు లెక్కింపు గది నుంచి డబ్బును అనధికారికంగా తరలించడం లేదా దాచిపెట్టినట్లు 105 ఘటనలు గుర్తించినట్లు సిట్? తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చి, జస్టిస్ వీ మోహనతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. నగదు వ్యవహారంలో అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతుండగా, విలువైన వెండి వస్తువులు, ఇతర విరాళాల విషయంలో మాత్రం తనిఖీల్లో ఎలాంటి తేడాలు గుర్తించలేదని నివేదిక వెల్లడించింది. ఆలయంలోని యాత్రికుల సౌకర్య కేంద్రం (పీఎఫ్?సీ)లో ఉన్న నగదు లెక్కింపు గది, ఇతర డిజిటల్ ఆధారాలను సిట్? పరిశీలించింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551